
# పసి హృదయాలు

ఆర్కాటు వెంకటరమణ





"వంశీ! కావ్యా! లేవండి! తెల్లారింది"
తల్లి సుగుణ మేలుకొలుపు.

"లేవాలి! లేవాలి! టైం ఏడయింది" అంటూ తల్లి రెండోసారి పిలుపు!

బద్ధకం అటు తిరిగి ఇటు తిరిగి చివరికి ఇద్దరూ లేచారు. టైం ఏడుంబావయింది.

"కమాన్! క్విక్! త్వరగా బ్రష్ చేసుకోండి" తల్లి ఆజ్ఞ.

బ్రష్ చేసుకొచ్చారిద్దరూ!

"మమ్మీ !డాడీ ఏదీ?"
అంటూ పిల్లల ప్రశ్న.



"ఇంకా ఇంత సేపా! అవుడే మీ డాడీ ఆఫీసుకు వెళ్ళిపోయారు"

"మమ్మీ! మరి... మరి..." అంటూ వంశీ వాళ్ళ మమ్మీ వైపు చూశాడు.

"మేథ్స్ హోంవర్కు కదూ...నైటు అడక్కపోయావా" అంటూ పిల్లలిద్దరికీ హార్లిక్స్ కలిపిచ్చింది.

"మమ్మీ! నైటు నైనయినా డాడీ రాలేదు కదా!" అంటూ అన్నయ్యను వెనకేసుకొచ్చింది కావ్య.

"సరేలేవే! ఇవుడు ఏమయింది.!ఇవ్వాళ నైటు వస్తారు గదా! అవ్వడడగండి !ఇవుడు నాకు టైం లేదు... తొందరగా రెడీకాండి! నాకు ఆఫీసుకు టైం అవుతుంది" అంటూ తొందర పెట్టసాగింది. అన్నా చెల్లెలు ఇద్దరూ హార్లిక్సు గ్లాసులతో వరండాలోకి వచ్చారు పొరుగింటి వైపు చూశారు. తన క్లాస్‌మేట్ 'మధు'కు మేథ్స్ హోంవర్క్ చెప్పిస్తూ కనవడింది వాళ్ళ మమ్మీ!

"తీరిగ్గా కూర్చుంటె స్కూల్ బస్ మిస్సవుతారు! క్విక్! హర్రీయప్! త్వరగా రెడీకాండీ" అంటూ తల్లి మందలింపు!

స్నానాలు చేశారు! యూనిఫారమ్ కనవట్లేదు! "మమ్మీ యూనిఫారమ్" అంటూ కోరస్‌గా అరిచారిద్దరూ! "అబ్బబ్బా! ఏమి విసిగిస్తార్రా" అంటూ బీరువాలో నుంచి డ్రస్ తీసిచ్చింది.

డ్రసప్ అయ్యారు.

"మమ్మీ! టైం ఎయిట్ ఫిఫ్టీన్!"

"ఇదిగో! అయిపోవచ్చె!" అంటూ ఇద్దరికీ బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసింది. ఇద్దరికీ విడివిడిగా లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్, చిన్న టవలు చెరో క్యారియర్ బాగ్‌లో సర్దింది.

బ్రేక్‌ఫాస్ట్ ముగించుకొని, షూస్ వేసుకొన్నా రిద్దరూ!

ఆదరా బదరాగా సుగుణ స్నానం ముగించింది! డ్రసప్ అయ్యింది. బ్రేక్‌ఫాస్ట్ ముగించి లంచ్‌బాక్స్ తీసుకొని కేకేసింది "వంశీ! చెకప్ యువర్ కీస్! ఈవినింగ్ టిఫిన్‌కి ఫ్రిజ్‌లో స్నాక్స్ వున్నాయి. స్కూల్, ట్యూషన్ అయిపోగానే జాగ్రత్తగా నీవు చెల్లెలు ఇద్దరూ ఇంటికి వచ్చేయండి! సాయంత్రం కొంచెం లేటవుతుంది నాకు! ఇవాళ ఇన్‌స్పెక్షన్ వుంది" జాగ్రత్తగా ఇంటి దగ్గరుండండి!

"ఓకే! మమ్మీ! టా! టా!" అంటూ బై చెప్పి బస్టాపుకు బయల్దేరారు.

నూరు గజాలుంటుంది బస్టాపు వీవుమీద వుస్తకాల మోత, చేతిల్ కారియర్ బాగ్, ఎదురుగా చురుక్కుమనిపించే ఎండ... ఆ లేత చర్మాలు ఎండకు ఎర్రగా కందిపోయాయి. స్కూలు బస్సింకా రాలేదు. ఇంతలో తమ క్లాస్‌మేట్ అయిన మధు, మంజు ఇద్దరూ తండ్రి వెనక స్కూటర్‌లో రివ్వున వెళ్ళిపోయారు. మధు, మంజుల అదృష్టానికి కొంచెం మనసులో అసూయ లాంటిది అనిపించింది వంశీకి కావ్యకి. తమకెమో ఈ బస్సు కోసం ఎదురు చూవులు!

స్కూల్ బస్ వచ్చింది. అందరూ పిల్లలు బిలబిలమంటూ ఎక్కేశారు.

వంశీ ఫోర్త్‌క్లాస్, కావ్య యుకేజీ చదువుతున్నారు. ఓ ప్రఖ్యాత కాన్వెంట్‌లో! వంశీ డాడీ ఫ్యాక్టరీలో సూపర్వైజర్‌గా పంచేస్తున్నాడు. మమ్మీ గవర్నమెంట్ ఆఫీసులో టైపిస్టుగా పంచేస్తుంది. భార్యాభర్తలు పనిచేసి సంపాదిస్తే కాని గడవని రోజులు. తప్పనిసరి అయింది. పిల్లలను మంచి కాన్వెంట్‌లో చేర్పించి ఖరీదైన చదువులు చెప్పించాలని ఆ తల్లితండ్రుల ఆశ. కాన్వెంట్‌లో సీటంటె మజా కావా! ఎంత కష్టపడి అయినా సరే, ఖరీదైన మంచి చదువు చెప్పించాలని ఖరీదైన కాన్వెంట్‌లో చేర్చారు. కాన్వెంట్ చదువు, ఫీజులు, డొనేషన్లు, వుస్తకాలు, బస్సు ఛార్జీలు అన్నీ కలసి తడిసి మోపెడయ్యాయి. ట్యూషన్ సరేసరి తప్పదు. ఖర్చులు పెరగడంతో వంశీ డాడీ ఓవర్‌టైములు కూడా వదలట్లేదు.

లంచ్ బ్రేకయింది.

పిల్లలు క్లాసులోంచి బైటికి వచ్చారు. వంశీ తన క్యారియర్ బాగ్ తీసుకుని చెల్లెలికోసం చూశాడు. ఎక్కడా కనవట్లేదు. క్లాసు రూంలో తొంగిచూశాడు. బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ కూర్చుంది.

"కావ్యా! రా! తొందరగా టైమవుతుంది... ఏమైంది ఎందుకు ఏడుస్తున్నావ్" అంటూ ప్రశ్నించాడు.

"మరీ... మరి..." అంటూ చెప్పబోతుండగా ఎక్కిళ్ళు వట్టాయి. తొందరపడి వాటర్ బాటిల్ తీసివ్వబోయాడు. వంశీ చేయిజారింది. నీళ్ళన్నీ కిందొలికిపోయాయి. 'అరె! నీళ్ళు కింద పడిపోయాయే' అని బాధపడి చెల్లెలి క్యారియర్ బాగ్‌లో మంచి తీసిచ్చాడు. కొద్దిగా తాగింది.

"పద! పద! టైమయితుంది" అంటూ చెల్లెల్ని పిలుచుకుని బైట కాంపౌండ్లో వున్న చెట్టు కింద కూర్చున్నారు. క్యారియర్‌లను విప్పారు. ఎప్పుడో పొద్దున చేసిన వంట! అదో రకమయిన వాసన. సాంబారు అన్నం, పెరుగు అన్నం. పిడచగట్టుకుపోయింది. కొద్దిగా నీళ్ళు కలువుకుని అలాగే తిన్నాడు. చెల్లెలు తినట్లేదని చెప్పి కొద్దిగా నీళ్ళు కలువుకుని అలాగే తిన్నాడు. చెల్లెలు తినట్లేదని చెప్పి కొద్దిగా అనునయించబోయాడు! కాని చెల్లెలు చూస్తున్న దృశ్యం చూసి అలాగే వుండిపోయాడు.

మధు మంజు వాళ్ళ మమ్మీ వేడి వేడి అన్నం ఇద్దరికీ కలిపి పెడుతుంటే, ముద్దుగా గారాబం చేస్తూ, ఆనందంతో తుళ్ళుతూ, నవ్వుతూ వుంటే ఆ పిల్లలను చూస్తే, చిన్ని బుర్రలయిన వాళ్ళకు తాము ఏదో కోల్పోయినట్టు అనిపించింది. వాళ్ళ అదృష్టానికి ఈర్ష్య కలిగింది.

ఇంతలో బెల్! ఆఫ్టర్‌నూన్ క్లాసెస్! తరవాత ట్యూషన్! అన్నీ ముగించుకుని, సాయంకాలం అయిదు గంటలకు బస్సెక్కారు. బస్టాపులో దిగి తిరిగి ఇంటికొస్తుంటె ఉదయం చూసిన దృశ్యం తిరిగి కంటబడింది.

పొరుగింట్లో వున్న మధు మంజుల తల్లిదండ్రులు పెద్ద ఆస్తిపరులు. ఇద్దరూ ఉద్యోగం చేసే అవస్థ లేదు. మధు డాడీ పెద్ద షావు ఓనర్! పిల్లల్ని అవురూవంగా చూసుకొంటున్నారు. తన దగ్గరున్న డూప్లికేట్ 'కీ'తో తాళం తీశాడు వంశీ! రేగిన జుట్టు. ఎండకు కందిపోయిన లేత చర్మం, మట్టి గొట్టుకుపోయిన యూనిఫారమ్, షూస్, వీవుపైన బుక్స్ లగేజి, చేతిలో క్యారియర్. అలసటగా వచ్చారు ఇద్దరూ ఇంట్లోకి! వుస్తకాల బాగ్ అలా సోఫాపైకి పారేశారు! షూస్ విప్పేశారు. సాక్సులు అలా వడేశారు. అన్నీ వదిలించుకోగానే పెద్ద రిలీఫ్! అలాగే వరండాలోకి వచ్చి కూర్చుండిపోయారు నిస్సత్తువగా, నిర్లిప్తంగా. సాయంకాలం చల్లగాలి వీస్తోంది.

పిల్లల్ని దగ్గరుండి స్నానం చేయించింది! ఈవినింగ్ డ్రస్ వేసింది. వేడివేడిగా బోర్నవిటా కలిపిచ్చింది. తినడానికి కారవ్పూస ఇచ్చింది. ముద్దు ముద్దుగా వాళ్ళ స్కూలు విశేషాలు చెవుంటే, నవ్వుతూ వింటూ కూర్చుంది మధు మంజుల వాళ్ళ మమ్మీ.

ఇదంతా చూస్తున్న కావ్య అడిగింది అన్నయ్యను "ఒరే, అన్నయ్యా! మనకూ అలాంటి డాడీ మమ్మీ వుంటే బావుండేది కదరా!"

వంశీ ఏం మాట్లాడలేదు.

మౌనంగా తన బుక్స్ తీసి హోంవర్కు చేయడం మొదలుపెట్టాడు. కాంపౌండ్ గేటు కానుకుని అలా నిలబడిపోయింది కావ్య! పొరుగింటి వాళ్ళను చూస్తూ!

ఆరున్నరయింది! మమ్మీ రాలేదు... డాడీ కూడా రాలేదు. ఆకలవుతోంది!... ఏం చేయబుద్ధి కాలేదు. రిమోట్ కంట్రోల్‌తో టి.వి. ఆన్‌చేసింది కావ్య! పాట వస్తూంది.

"పొరుగు వాళ్ళ పావలాగ పెట్టివుట్ట లేదులే

అమ్మతో నాన్నతో హాయి నోచుకోములే"

